267) పాడి/సారంగ

ప|| జాజు జాజేకాక దిరిశపు బువ్వౌనా | నీ జాడెంతయిన నీవు మానేవా ||

చ|| సంపెంగ పూవులలోన సారెకు జూచిన తన | కంపేకాక తనకాశమానీవా |
యింపులు గొందరికి యీరసాలు గొందరికి | జంపుల నీగుణముల జూడమానేవా||

చ|| పొగడ పూవులలోన పొందుగ జూచిన తావి | తగుగాక తామదము మానీనా |
నిగిడిన నీచేత నీబోంట్లకే కాక | నుగిడి నీగుణములు మంచివయ్యీనా ||

చ|| కామించి కలువలు కన్నుల నద్దుకొనిన | కామునమ్ములునేడు గాక మానీనా |
దీమనపు వెంకటేశ తెమలనికూటముల | ఆమని మాకోరికల ఆసమానీనా ||